క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ సీతారాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించగలరని ఆయన కోరారు.

ఇంటర్మీడియట్‌లో ఉచిత విద్య

ఇబ్రహీంపట్నం: కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు డీఆర్‌డీఏ ద్వారా 2024–25 సంవత్సరానికి గాను ఉచిత విద్య అందించనున్నారు. ఇబ్రహీంపట్నంలోని వాసవి జూనియర్ కాలేజీని డీఆర్‌డీఏ ఎంపిక చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల, కేజీబీవీ హాస్టల్స్‌లో చదివిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 7.0 జీపీఏకు పైగా గ్రేడ్ సాధించిన వారు అర్హులని డీఆర్‌డీఏ యాజమాన్యం తెలిపింది. ఎలాంటి ఫీజు చెల్లించకుండా ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరొచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 6363008585 ఫోన్ నెంబర్‌లో సంప్రదించొచ్చని వాసవి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ తెలిపారు.

పోచమ్మ ఆలయంలో పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

కడ్తాల్: మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయంలో ఆదివారం ఆలయ నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, సత్యంయాదవ్, మల్లేశ్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, పాండుయాదవ్, రాములు, జగన్, వడ్డెరవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేణుగోపాల స్వామి కల్యాణం



స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తదితరులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి బ్రాహ్మణపల్లిలో రుక్మిణి సహిత వేణుగోపాల స్వామి కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ, కొంతం వెంకట్‌రెడ్డి, సామ భీంరెడ్డి, గుండ్లపల్లి ధన్‌రాజ్ గౌడ్ తదితరులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.

వీరభద్రస్వామి కల్యాణం



కొలువైన వీరభద్ర స్వామి

మంచాల: మంచాల గ్రామంలో వీరభద్ర స్వామి కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వీరభద్ర స్వామి–భద్రకాళికి కల్యాణం చేశారు. అనంతరం భక్తి పాటలతో భజనలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

‘మల్లు రవి గెలుపు ఖాయం’

మాడ్గుల: నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మాడ్గుల మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో అధికారంలోకొచ్చామని పార్లమెంటు ఎన్నికల్లో కూడా కేంద్రంలో గెలిచి అధికారం చేపట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సరళిని చూస్తే మల్లు రవి గెలవబోతున్నట్లు ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీల పథకం పేద ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మాణం!

- మేడిగడ్డ తండా–శంకరకొండ తండా మధ్య ఏర్పాటు
- నిధులు మంజూరైనా పూర్తికాని పనులు
- కత్వ వాగు ప్రవహిస్తే రెండు తండాలకు తప్పని ఇబ్బందులు
- నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు



బ్రిడ్జి కోసం నిర్మించిన పిల్లర్లు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా నుంచి శంకరకొండ తండా మధ్య కత్వ వాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిపేశారు. పనులు ప్రారంభించి నెలలు కావస్తున్నా పూర్తి చేయలేదని ఆయా తండాల గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో కత్వ వాగు ప్రవహిస్తుంది. దీంతో ఎప్పటిలాగే ఇబ్బందులు తప్పవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ పట్టించుకోవడం లేదు.

నిధులు మంజూరు

ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా నుంచి శంకరకొండ తండా మధ్య కత్వా వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి మూడేళ్లక్రితం అప్పటి ప్రభుత్వం పీఎంజీఎస్‌వై క్రింద రూ.3.10 కోట్లు మంజూరు చేసింది. ఆమనగల్లు పట్టణంలోని సురసముద్రం చెరువు నుంచి అలుగు పారి మేడిగడ్డ తండా నుంచి శంకరకొండ తండా మధ్యలో వాగు ప్రవహిస్తుంది. వర్షాకాలంలో కత్వవాగు ప్రవహించడంతో రెండు తండాల మధ్య రాకపోకలు నిలిచిపోతుంది. శంకరకొండ తండా గిరిజనులు ఆమనగల్లుకు రావడానికి పోలెపల్లి మీదుగా దాదాపు 10 కిలోమీటర్లు తిరిగి ప్రయాణించాల్సిందే.

ఎన్నో ఏళ్లుగా గిరిజనులు బ్రిడ్జి నిర్మించాలని కోరడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించింది.

పనుల్లో జాప్యం

మేడిగడ్డ తండా–శంకరకొండ తండాల మధ్య కత్వ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరైన పనులు ప్రారంభించలేదంటూ పలుమార్లు గిరిజన యువకులు నిరాహార దీక్షలు చేపట్టారు. 2022, సెప్టెంబర్‌లో కత్వవాగు ప్రవాహంలో నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మేడిగడ్డ తండా గేటు వద్ద ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు పనులు వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించారు. అప్పట్లో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ వద్ద ఓ నాయకుడు కాంట్రాక్ట్ తీసుకుని పనులు ప్రారంభించలేదని ఆరోపణలు వచ్చాయి. దీంతో స్పందించిన అధికారులు రెండు తండాల మధ్య రాకపోకలకు తాత్కాలిక ఏర్పాట్లు చేయించారు.

పనులు ప్రారంభం

గతేడాది ఎట్టకేలకు కత్వ వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించారు. అప్పటి ప్రజాప్రతినిధుల ఒత్తిడితో అధికారులు కాంట్రాక్టర్‌తో పనులు చేయించారు. దీంతో బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఇబ్బందులు తీరుతాయని గిరిజనులు సంతోషించారు. అయితే పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ కేవలం పిల్లర్లు నిర్మించి పనులు నిలిపివేశారు. పనులు నిలిపివేయడంతో రెండు తండాల గిరిజనులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ వర్షాకాలంలో కూడా తమకు తిప్పలు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేసినట్లు తెలిసింది.

చర్యలు తీసుకోవాలి



కత్వ వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలి. బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా పిల్లర్లు వేసి పనులను నిలిపివేశారు. వర్షాకాలంలో కత్వవాగు ప్రవహిస్తే ఇబ్బందులు పడాల్సివస్తుంది. అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి.
– నేనావత్ మహిపాల్, శంకరకొండ తండా

మైసిగండి ఆలయంలో పూజలు



కడ్తాల్: మైసిగండి ఆలయంలో పూజలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కుటుంబ సభ్యులు, నాయకులు

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి ఆలయంలో ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాధవి దంపతులతో పాటు ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేతో పాటు ఆయన కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వెంకట్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, కేశవులు, జంగయ్య, భూపతిరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బీచ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

గీతా జ్ఞానమే త్రైత సిద్ధాంతం

ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక జిల్లా సభ్యుడు నాగ్యనాయక్



త్రైత సిద్ధాంతంపై ప్రచారం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

షాద్‌నగర్: మాధవుడు ప్రబోధించిన గీతా జ్ఞానమే త్రైత సిద్ధాంతమని ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక మహబూబ్‌నగర్ కమిటీ జిల్లా సభ్యుడు నాగ్యనాయక్ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని భీమారం, అయ్యవారిపల్లి, ఉప్పరిగడ్డ గ్రామాల్లో ఇందూ జ్ఞానవేదిక సభ్యులు భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ్యనాయక్ మాట్లాడుతూ.. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ, అను మూడు ఆత్మల గురించి తెలుసుకోవడం ద్వారా మధ్యాత్మ ఆరాధనతో ధర్మ స్థాపన జరుగుతుందన్నారు. ఇదే త్రైత సిద్ధాంత ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జ్ఞానవేదిక సభ్యులు శ్రీనివాసులు, కిషోర్, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్, తిరుపతయ్య, కృష్ణయ్య, బుచ్చిలింగం, యాదయ్య, శ్రీనివాసులు, సావిత్రమ్మ, ఉదయ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థులు (1993-1994 బ్యాచ్)

తలకొండపల్లి: మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993–1994లో చదివిన పదోతరగతి విద్యార్థులు ఆదివారం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలోని మైసమ్మ ఆలయ సన్నిధిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి మైసిగండికి వచ్చారు. అక్కడ ఒకరినొకరు చేయిచేయి కలుపుకున్నారు. ఆప్యాయంగా పలుకరించుకున్నారు. తమ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ పాఠశాలలో చేసిన ఆనాటి చిలిపి చేష్టలు, జ్ఞాపకాలు, మధురస్మృతులను నెమరువేసుకున్నారు. తమ అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేణు, రాము, శ్రీరాములు, ఆనంద్, రహీం, యాదగిరి, సత్యం, సునీత, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్: సుందరయ్య వర్ధంతిలో కిషన్ తదితరులు



ఇబ్రహీంపట్నం: సీపీఎం నాయకుల నివాళి



తలకొండపల్లి: సుందరయ్య వర్ధంతి వేడుకలు

‘సుందరయ్య’ సేవలు మరువలేనివి

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలను నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో రాజకీయనాయకులు, కమ్యూనిస్టులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. రాగన్నగూడలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ, కార్యవర్గ సభ్యులు మాట్లాడారు. చిన్నపటినుంచే ఆర్థిక అసమానతలు, అంటరానితనం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఇబ్రహీంపట్నంలో జిల్లా కార్యవర్గసభ్యుడు సామేల్, తుర్కయంజాల్‌లో డి కిషన్, ఆమనగల్ ఏరియా కన్వీనర్ కానుగుల వెంకటయ్య పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: నివాళులర్పిస్తున్న సామేల్, సీపీఎం నేతలు

కురిసిన చిరుజల్లులు



అమ్డాపూర్‌లో కురుస్తున్న వర్షం

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆదివారం ఆయా గ్రామాల్లో చిరుజల్లులు కురిశాయి. దీంతో ఆయా గ్రామాల్లోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమ్డాపూర్, ముర్తుజాగూడ, బాకారం, కనకమామిడి, తోల్‌కట్ట, ఎన్కెపల్లి, అజీజ్‌నగర్, హిమాయత్‌నగర్, నదీమ్‌నగర్, కాశీంబౌలి, చిన్నమంగళారం, టోల్‌కట్ట, ఎత్‌మార్‌పల్లి, నక్కలపల్లి, ఆయా గ్రామాల్లో సాయంత్రం వేళ చిరుజల్లులతో వర్షం కురిసింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

కొందుర్గు: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. చౌదరిగూడ మండల పరిధిలోని రావిరాల గ్రామంలో నిర్వహించిన బీరప్ప ఉత్సవాల్లో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలన్నారు. భగవన్నామస్మరణతో ముందుకు సాగాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు, ఆంజనేయులు, శేఖర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సామ్యూల్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. సామ్యూల్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేదల కోసమే ట్రస్ట్ ఏర్పాటు

ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్

కడ్తాల్: నిరుపేద ప్రజలకు సేవలందించేందుకే రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశామని ట్రస్ట్ చైర్మన్ జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామానికి చెందిన కర్రె శిలారి ఇంటి నిర్మాణానికి 30 బస్తాల సిమెంటును దశరథ్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఏ ఆపద వచ్చిన ఆదుకునేందుకు ట్రస్ట్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు.

బాధిత కుటుంబానికి...

ముద్విన్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొర్షకొండ తండాకు చెందిన సభావత్ సోమ్లా శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ దశరథ్ నాయక్ బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5 వేలు సాయం చేశాడు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ ఆనంద్, జిల్లా జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ రహమాన్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహరెడ్డి, హరిచంద్, యాదయ్య, వీరయ్య, పాండు, వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కళాకారులకు ఆర్థిక సాయం

తలకొండపల్లి: మండల పరిధిలోని పడకల్‌లో రేణుక ఎల్లమ్మ స్టేజి నాటికను ప్రదర్శించిన సందర్భంగా కళాకారులకు ఆర్థిక సాయం చేశారు. నాటక ప్రదర్శన ఖర్చుల నిమిత్తం, ప్రోత్సాహకంగా శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాసురెడ్డి అందజేసిన రూ. 10వేలు ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి కళాకారులకు అందజేశారు. అనంతరం చైర్మన్ గట్ల కేశవరెడ్డి మాట్లాడుతూ కనుమరుగవుతున్న కళలను బ్రతికిస్తున్నా కళాకారులను ప్రతిఒక్కరూ ఆదరించాలన్నారు. అప్పుడే కళలు జీవిస్తాయన్నారు. భావితరాలకు అందించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసురెడ్డి, రామచంద్రయ్య, జంగయ్య, రమేశ్, పోషయ్య, నరసింహా తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి: కళాకారులకు ఆర్థిక సాయం చేస్తున్న కేశవరెడ్డి, తదితరులు

విరాళం..

యాచారం: మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న విశ్వకర్మల సంఘం భవన నిర్మాణానికి మాజీ ఎంపీటీసీ సభ్యుడు మోటె శ్రీశైలం రూ. 20వేల సాయం చేశాడు. గ్రామంలో ఆదివారం విశ్వకర్మల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన శ్రీశైలం విరాళం అందజేసిన అనంతరం మాట్లాడారు. గ్రామంలో దాతలు ముందుకు వచ్చి భవన నిర్మాణానికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నల్లోల చంద్రయ్య, గోదాసు నర్సింహ, శ్రీను, బేత జంగయ్య, సంగెం మల్లేశ్, రవి, మల్లేశ్, విశ్వకర్మల సంఘం నాయకులు ప్రకాష్‌చారి, శ్రీనువాస్‌చారి, రవి చారి, అంజయ్య చారి, బాలచారి తదితరులు పాల్గొన్నారు.



యాచారం: విశ్వకర్మల సంఘం భవన నిర్మాణానికి విరాళం అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీశైలం